ఈనాడు
epaper.eenadu.net

# హైదరాబాద్ మెట్రోకు అంతర్జాతీయ గుర్తింపు



పురస్కారంతో ఎల్‌అండ్‌టీ సీఎండీ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్, ఎండీ కేవీబీ రెడ్డి, ప్రతినిధులు

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: జర్మనీలోని హాంబర్గ్‌లో ఇటీవల జరిగిన 'ది ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్' (యూఐటీపీ)-2025 పురస్కారాల ప్రదానోత్సవంలో హైదరాబాద్ మెట్రోరైలు లిమిటెడ్ (ఎల్‌అండ్‌టీ ఎమ్ఆర్‌హెచ్‌ఎల్)కి ప్రత్యేక గుర్తింపు లభించింది. రోడ్స్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ (ఆర్‌టీఏ) తోడ్పాటుతో 'ఆప్టిమైజ్డ్ మెట్రో ఆపరేషన్ ప్లాన్స్ లీడింగ్ టు ఇన్‌క్రీజ్డ్ రెవెన్యూ ఫర్ ట్రెయిన్ ప్రాజెక్టుకుగాను పురస్కారం దక్కింది. ఈ మేరకు సంస్థ ఎండీ, సీఈవో కేవీబీ రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. పట్టణ ప్రాంతాల్లోని రాకపోకలను సమర్థంగా నిర్వహిస్తున్న ప్రాజెక్టులకు యూఐటీపీ ఏటా పురస్కారాలు ఇస్తుంది. 2025 ఎడిషన్‌కి ప్రపంచవ్యాప్త అగ్రగామి ట్రాన్సిట్ ఆపరేటర్ల నుంచి సుమారు 500 ఎంట్రీలు వచ్చాయి. 'ఆపరేషనల్ ఎక్సలెన్స్' కేటగిరిలో హైదరాబాద్ మెట్రో సమర్పించిన ఎంట్రీకి టాప్ 5 తుది జాబితాలో చోటు దక్కింది. డేటా సమర్థత ఆధారిత విధానాలకుగాను ప్రత్యేక గుర్తింపు లభించింది. 'నిర్వహణ సామర్థ్యాలు, వినూత్న వ్యూహాలతో హైదరాబాద్ మెట్రోను ప్రపంచ వేదికపై నిలబెట్టడం గర్వంగా ఉంది.' అని కేవీబీ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.

Date : 01/07/2025 EditionName : GREATER HYDERABAD PageNo :